హైటెక్ పద్ధతుల్లో హృద్రోగ చికిత్స సులభం

మారిన జీవనశైలి, కొరవడిన వ్యాయామం, మద్యపానం, ధూమపానం, పెరిగిన మధుమేహం,కొలెస్ట్రాల్, హై బీపీలతో హృద్రోగ సమస్యలు పెరిగాయి. పెరిగిన రోగాలతోపాటు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది. దీంతో హృద్రోగులకు పరీక్షలు, చికిత్స చేయడంలో ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. ఆధునిక వైద్యంలో సులభంగా పరీక్షలు జరపడం నుంచి ఎలాంటి గుండెకోత లేకుండానే గుండెలో కృత్రిమమైన వాల్వ్‌ను అమర్చడం దాకా సరికొత్త విధానాల గురించి వివరిస్తున్నారు సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె. నరసరాజు.

డాక్టర్ కె. నరసరాజు
సీనియర్ కార్డియాలజిస్ట్
యశోదా హాస్పిటల్,
సికింద్రాబాద్, హైదరాబాద్
ఫోన్ : 98480 52401

హృద్రోగులను పరీక్షించేందుకు ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వును లోపలి భాగం నుంచి చూసే మూడు కొత్త పరీక్షా విధానాల వల్ల రోగికి రక్తనాళాలు ఎంత మేర కొవ్వు పేరుకుపోయింది? రక్తనాళంలో రక్త ప్రసరణ ఎంత శాతం జరుగుతుందో స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఈ పరీక్షల వల్ల రోగికి మెరుగైన వైద్యం అందించేందుకు వీలవుతుంది. రోగికి యాంజియో ప్లాస్టీ చేయాలా? బైపాస్ సర్జరీ చేయాలా అనే సందిగ్ధత ఉన్నపుడు ఈ రెండింటిలో ఏది చేయాలో రక్తనాళంలో పేరుకున్న కొవ్వు శాతాన్ని బట్టి ఈ ఆధునిక పరీక్షల్లో తేలుతుంది. ఈ ఆధునిక పరీక్షల వల్ల 30 నుంచి 40 శాతం మందికి అనవసరమైన చికిత్స తగ్గించవచ్చు.

ఇంట్రావాస్కులర్ అల్ట్రాసౌండ్ పరీక్ష (ఐవీయూఎస్) :

ఈ విధానంలో ప్రత్యేక స్కానర్లు, కేథటర్ (ట్యూబ్) ల ద్వారా స్కానింగ్ టెక్నాలజీ సాయంతో రోగికి గుండె రక్తనాళం లోపలి నుంచి పేరుకుపోయిన కొవ్వును చూడవచ్చు. పేరుకుపోయిన కొవ్వును బట్టి అనవసరంగా బైపాస్ సర్జరీ చేయకుండా నివారించవచ్చు.

ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వు పద్ధతి (ఎఫ్‌ఎఫ్‌ఆర్) :

ఈ ప్రత్యేక పరికరం సహాయంతో స్కానర్స్, ప్రత్యేక ట్యూబ్ ద్వారా ఈ పరీక్ష చేస్తారు. దీని వల్ల నాళంలో రక్త ప్రసరణ ఏమేర జరుగుతుందనేది గమనించ వచ్చు. ఈ పరీక్ష వల్ల గుండె రక్తనాళంలో రక్తప్రసరణ శాతం తగ్గితేనే శస్త్రచికిత్స చేస్తారు.

ఆప్టికల్ కొహరెన్స్ టోమోగ్రఫీ : ప్రత్యేక పరికరంతో స్కానర్‌ల సాయంతో చేసే ఈ పరీక్ష లో రక్త నాళంలో కొవ్వు ఎంతమేర అడ్డుకుంటుందో స్పష్టంగా తెలుస్తుంది. ఈ పరీక్షల వల్ల రోగికి ఎలాంటి చికిత్స అవసరమనేది కార్డియాలజిస్టులు ఖచ్చితంగా నిర్ధారించవచ్చు.

పర్కుటేనియస్ ఆర్టిఫిషియల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ :

హృద్రోగులకు ఎలాంటి గుండె కోత లేకుండానే ఈ సరికొత్త పరికరం సాయంతో గుండెలోని వాల్వ్‌లో కృత్రిమ వాల్వ్‌ను అమర్చవచ్చు. యాంజియో ప్లాస్టీ లాగానే తొడ లేదా చేయి రక్తనాళం ద్వారా కృత్రిమ వాల్వ్‌ను పంపి, గుండెలో అమరుస్తారు. దీనివల్ల హృద్రోగ చికిత్స మరింత సులభం కానుంది. ఇప్పటికే ఈ విధానం యూరోపియన్, అమెరికా దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. ఖరీదైన ఈ చికిత్స త్వరలోనే మన దేశానికి రానుంది.

ప్రత్యేక పేస్‌మేకర్లు

అభివృద్ధి చెందిన వైద్య విజ్ఞానంతో హృద్రోగులకు ప్రాణాపాయం తగ్గింది. వందశాతం బ్లాక్ అయిన రక్తనాళాన్ని కూడా అభివృద్ధి చెందిన వైద్యంతో ఎలాంటి అవరోధాలు లేకుండా చికిత్స చేయవచ్చు. గుండె నొప్పితో బాధపడుతూ చివరిదశకు చేరిన రోగులు సైతం మృత్యువాత పడకుండా కాపాడేందుకు వీలుగా గుండెలో అమర్చే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఆకస్మాత్తుగా గుండె ఆగిపోయి మళ్లీ కోలుకున్న వారు ఉంటారు. అలాంటి వారికి మళ్లీ గుండె నొప్పి రాకుండా ఇంప్లాంటబుల్ కార్డియో వెర్టర్ డి ఫిబ్రిలేటర్ అనే పరికరాన్ని అమర్చవచ్చు.

కార్డియాక్ రీసింక్రనైజేషన్ థెరపీ (సీఆర్‌టీ) : గుండె నొప్పి వచ్చి గుండె వీక్ అయిన వారికి కూడా ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పరికరాన్ని చర్మం కింద అమర్చి ఎలక్ట్రిక్ జనరేట్ చేసే యూనిట్ ద్వారా బలహీనంగా ఉన్న గుండెను కూడా సమర్థంగా పనిచేయించవచ్చు.

హృద్రోగులకు జాగ్రత్తలు

* హృద్రోగులు క్రమం తప్పకుండా వైద్యులు సూచించిన మందులు సక్రమంగా వాడాలి.
* శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్ పెరగకుండా చూసుకోవాలి. అందుకు వైద్యుని సలహాలు పాటించాలి.
* జీవితాంతం రక్తం పలచబడేలా, శరీరంలో కొవ్వును తగ్గించేలా ఆస్పిరిన్, స్టాటింగ్ అనే మందులను కార్డియాలజిస్టు పర్యవేక్షణలో వాడాలి.
* మానసిక ఒత్తిడి, టెన్షన్ లేకుండా క్రమబద్ధమైన జీవితం గడపాలి.

ముందు జాగ్రత్తలివి...

* హృద్రోగాలు వచ్చిన తర్వాత సత్వర చికిత్స చేయించుకోవటమే కాదు, గుండెకు సంబంధించి రోగాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. వ్యాయామం, డైట్‌లో మార్పులతోపాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.
* ప్రతి రోజు వ్యాయామం చేయాలి.
* కొవ్వు, తీపి పదార్థాలు తగ్గించి పీచుపదార్థాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలి.
* ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి.
* ఆరోగ్యంగా ఉన్న వారు కూడా సంవత్సరానికి కనీసం ఒకసారి కొలెస్ట్రాల్, బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకొని, ఆయా వ్యాధులు రాకుండా నివారించుకోవాలి.
* హృద్రోగులు ఉన్న కుటుంబాలకు చెందిన వారికి జన్యుపరంగా గుండెజబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. అందువల్ల వారు ఖచ్చితంగా గుండె పరీక్షలు చేయించుకోవాలి.

వెన్నునొప్పికి డిస్కులే మూలం కాదు

అతని పేరు డి. సురేష్. వయసు 39 సంవత్సరాలు. ఎత్తు 5.7 అంగుళాలు, బరువు 86 కేజీలు. చిన్న ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న అతనికి 9 ఏళ్ల క్రితం వెన్ను నొప్పి మొదలయ్యింది. ఆ సమయంలోనే ఒకసారి బాగా బరువున్న వస్తువొకటి పైకి లేపాడు. ఆ వెంటనే వెన్నులో భరించలేనంత నొప్పి మొదలయ్యింది. ఎంఆర్‌ఐ పరీక్ష చేయిస్తే, ఎల్ 4-ఎల్ 5, ఎల్ 5-ఎస్1, డిస్కుల్లో పగుళ్లు బారినట్లు, ఎల్4-ఎల్5 డిస్కుల వద్ద వాపు (బల్జ్) ఏర్పడినట్లు రిపోర్టు వచ్చింది. రిపోర్టు చూసిన డాక్టర్ వెంటనే శస్త్ర చికిత్స చేయాలన్నారు. శస్త్ర చికిత్స చేసిన మూడు రోజుల్లోనే మళ్లీ మామూలుగా నడవగలుగుతారని గట్టిగా చెప్పారు. వారి మాట మేరకు సురేష్ శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అయితే, మూడు రోజుల్లో కాదు శస్త్ర చికిత్స జరిగిన ఆరు నెలల దాకా మంచం మీది నుంచి లేవలేకపోయాడు. ఆ తరువాత కూడా ఎడమ కాలు అంతా అంటే నడుము నుంచి పిక్క దాకా పట్టేసినట్లు, చురుకులు, ఏ కాస్త పనిచేసినా నొప్పి రావడం మొదలయ్యింది. మరో డాక్టర్‌ను కలిస్తే ఎంఆర్‌ఐ పరీక్ష చేయించారు రిపోర్టు చూస్తే అంతకు ముందు ఒక డిస్కులోనే వాపు ఉంటే ఇప్పుడది మరికొన్ని డిస్కుల్లోనూ కనిపించింది. ఎల్1-ఎల్2, ఎల్2-ఎల్3, ఎల్3-ఎల్4, ఎల్4-ఎల్5, ఎల్5-ఎస్1 దాకా డిస్కులన్నీ దెబ్బతిన్నట్లు బయటపడింది. నొప్పి భరించలేనంతగా ఉందని చెబితే, ఎపిడ్యూరల్ షాట్ ఇస్తాం. దానితో మూడు వంతుల నొప్పి తగ్గిపోతుందని చెప్పారు. కానీ, నొప్పి కాస్తయినా తగ్గలేదు. మొత్తం జీవిత కాలంలో రెండింటికి మించి ఇవ్వకూడదనే ఎపిడ్యూరల్ షాట్స్ నాకు ఐదు ఇచ్చారు. నొప్పి ఏ మాత్రం తగ్గకపోవడంతో గత్యంతరం లేదని రెండవ సారి శస్త్ర చికిత్స చేశారు. అయినా ఫలితం లేకపోయింది. ఈ మధ్య కాలంలో , ఫిజియోథెరపీ, ట్రాక్షన్, ఆకుపంక్చర్ అల్ట్రా సౌండ్ థెరపీ ఇవన్నీ చేయించుకున్నాడు. వీటిలో ఏ ఒక్కటీ కనీస ఉపశమనం ఇవ్వలేకపోయాయి. పైగా అప్పటిదాకా ఎడమ కాలిలోనే ఉన్న సమస్య కుడికాలిలోనూ మొదలయ్యింది. పైగా నడుమంతా పట్టేసినట్లు ఉండడం, కాళ్లల్లో తిమ్మిర్లు, చురుకులు, అరికాళ్లల్లో పోట్లు, మంటలు ఇవన్నీ మొదలై తీవ్రమయ్యాయి. వీటికి తోడు లైంగికంగా స్తంభన సమస్య, శీఘ్రస్కలన సమస్యలు కూడా మొదలయ్యాయి. ఈ స్థితినుంచి ఉపశమనం రావడం ఎలా? అంటే మరోసారి శస్త్ర చికిత్స చేయించుకోవడమే అన్నారు అల్లోపతి డాక్టర్లు. అయితే, శస్త్ర చికిత్స చేసినా, కచ్చితంగా ఫలితం ఉంటుందని మాత్రం చెప్పలేం. అన్నారు. ఇదే సమయంలో ఆయుర్వేద చికిత్సల గురించి ఎవరో చెప్పగా విని పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న అతన్ని ఇద్దరు వ్యక్తులు వీల్‌ఛైర్ మీద మా క్లినిక్‌కు తీసుకు వచ్చారు

* * *

మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారు. కానీ, వెన్నెముకను పోలిన వెన్నెముక ప్రపంచంలో ఒక్కటైనా ఉండదు. వెన్నెముక నిర్మాణం అంత విలక్షణమైనది మరి! అందువల్ల అందరికీ ఒకే తరహా వైద్య చికిత్సలు ఫలితాల్ని ఇవ్వవు. ఈ విషయాన్ని గుర్తించని లోపమే అల్లోపతి చికిత్సల వైఫల్యానికి ప్రధాన కారణమవుతోంది. అయితే ఆయుర్వేద వైద్య విధానం పూర్తిగా వేరు. ఆయా వ్యక్తుల ప్రకృతిని, వెన్ను నిర్మాణంలోని విశిష్టతలను గుర్తుంచుకుని మరీ చికిత్స చేస్తుంది. వీటిలో మౌలికంగా 8 రకాల ప్రకృతులను వివరించారు. మౌలికంగా ఉండే ఆ ప్రకృతులను, ఆయా వ్యక్తుల ప్రత్యేకతలను పరిగణనలోకి తీసుకుని చికిత్స చేసినప్పుడే రోగి సమస్యను సంపూర్ణంగా తొలగించడం సాధ్యమవుతుంది. ఆ నిబద్ధత కారణంగానే ఆయుర్వేద వైద్య చికిత్సలు సమస్యను సమూలంగా తొలగించగలుగుతున్నాయి.

కటివస్తి చికిత్స వల్ల నడుము భాగంలోని నాడీ వ్యవస్థ అంతా చక్కబడటం వల్ల రక్త ప్రసరణ పెరిగి లైంగిక సమస్యలు కూడా తొలగిపోయాయి. వీటితే పాటే చేసిన వస్తి కర్మ చికిత్సల వల్ల ధాతువులన్నీ చక్కబడి, శరీరం మొత్తం ఆరోగ్యంగా మారిపోయింది.

వాత ప్రకోపమే సమస్య

వాతం మౌలికంగా వాత దోషం (గృధసీ వాతం) వల్ల వచ్చే సమస్య. అయితే వాతం అన్నది కేవలం వెన్నెముకకే పరిమితమై ఉండదు.మొత్తం శరీరమంతా వ్యాపించి ఉంటుంది. అందుకే ఆయుర్వేదంలో దెబ్బతిన్న డిస్కులకే పరిమితమై కాకుండా వెన్నెముక మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. వాత దోషాల దుష్ప్రభావాలు శరీరంలోని ఏదో ఒక అవయవాన్ని దెబ్బ తీయడానికి పరిమితం కావు. ఇవి రస, రక్త, మాంస, అస్తి, మజ్జ ఇలా ఐదు దాతువుల మీద దుష్ప్రభావాన్ని కలిగిస్తాయి. శరీరంలో వాతం పెరిగితే అస్తి (ఎముకలు) ధాతువు క్షీణిస్తుంది. అలాగే అస్తి ధాతువు క్షీణించినప్పుడు వాతం పెరుగుతుంది. ఇవి ఒకదానితో ఒకటి ముడివడిన సమస్యలు.

సూక్ష్మ కారణాలే ముఖ్యం

వెన్ను నొప్పి రావడానికి పైకి కనిపించే స్థూలకారణాలు కొన్నే అయినా, పైకి కనిపించని సూక్ష్మకారణాలు ఎన్నో ఉంటాయి. దృష్టినంతా దెబ్బ తిన్న డిస్కుల మీదే సారిస్తే అది మొత్తం వెన్నెముకకు చికిత్స చేసినట్లు కాదు. ఆయుర్వేదం ప్రకారం వెన్నునొప్పి అనేది వాతం వికృతి చెందడం వల్ల వచ్చే సమస్య. శరీరంలోని ప్రతి కదలికనూ నియంత్రించే వాతం నాడీ వ్యవస్థ, కండరాల వ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థలకు విసర్జన వ్యవస్థకు మూల ప్రేరకంగా ఉంటుంది. వాతాన్ని పూర్తిగా నియంత్రిస్తేనే ఈ వ్యవస్థలన్నీ సజావుగా పనిచేస్తాయి. అలా కాకుండా డిస్కులకే పరిమితమై చికిత్స చేస్తే దాని వల్ల కలిగే ఉపశమనం తాత్కాలికంగానే ఉంటుంది. శస్త్ర చికిత్స తరువాత ఆరుమాసాల దాకా లేవలేకపోవడానికి శరీరమంతా ఉన్న వాతాన్ని నియంత్రించకుండా డిస్కులకే పరిమితమై చికిత్స చేయడమే కారణం. దీని వల్ల లోపల వాతం పెరుగుతూనే ఉంటుంది. చేసిన చికిత్సల ఫలితం లేకుండా పోతుంది..

స్కార్ టిష్యూ సమస్య

శస్త్ర చికిత్స చేసిన భాగంలోని కణజాలమంతా ఒక కట్టలా తయారవుతుంది. దీన్నే స్కార్ టిష్యూ అంటారు. అతనికి వరుసగా రెండు సార్లు శస్త్ర చికిత్స జరగడం వల్ల అక్కడ మంచి టిష్యూ కన్నా, స్కార్ టిష్యూ ఎక్కువైపోయింది. ఇది కూడా ఫారన్ బాడీలా పనిచేస్తూ, మరింత నొప్పిని కలిగిస్తుంది. మళ్లీ మళ్లీ శస్త్ర చికిత్స చేయడం అంటే స్కార్ టిష్యూను మరింత పెంచడం, కండరాలను, మొత్తం శరీర వ్యవస్థను బలహీన పరచడమే.

చికిత్సల పరంపర

వెన్నునొప్పితో వచ్చిన సురేష్‌కు మొత్తం ఆరు వారాల చికిత్సను చేయించాం. అందులో భాగంగా శరీరంలో పేరుకుపోయిన కల్మషాలన్నిటినీ బయటికి పంపడం కోసం ముందుగా దీపన పాచన చికిత్సలు చేశాం. ఆ తరువాత మృదు విరేచనం, స్నేహ, స్వేదన (స్టీమింగ్) చికిత్సలు కూడా చేశాం. ఆ తరువాత తైల మర్ధనతో చేసే మర్మ చికిత్సలు అందించాం. వీటివల్ల కండరాల్లో, లిగమెంట్లలో, టెండాన్లలలో ఉన్న టెన్షన్ తొలగిపోయింది. ఆ తరువాత పత్రపోడలి పిండ స్వేదన చికిత్స చేశాం. ఇది కూడా శరీరంలోని విషపదార్థాల్ని తొలగిస్తుంది.

ఆ తరువాత కటి వస్తి, గ్రీవస్తి చికిత్సలు, వీటితో పాటు మర్మ చికిత్సలు, మేరు చికిత్సలూ చేశాం. వీటి వల్ల ఆ భాగాల్లో ఉన్న ఒత్తిడి తగ్గడంతో పాటు శస్త్ర చికిత్స వల్ల ఏర్పడిన స్కార్ టిష్యూ సమస్యలు కూడా తొలగిపోయాయి. వీటి తరువాత వారం రోజుల పాటు కొన్ని ప్రత్యేకమైన తైలాలను శరీరమంతా ధారగా పోసే సర్వాంగ ధార చికిత్స చేశాం. కటివస్తి చికిత్స వల్ల నడుము భాగంలోని నాడీ వ్యవస్థ అంతా చక్కబడటం వల్ల రక్త ప్రసరణ పెరిగి లైంగిక సమస్యలు కూడా తొలగిపోయాయి. వీటితే పాటే చేసిన వస్తి కర్మ చికిత్సల వల్ల ధాతువులన్నీ చక్కబడి, శరీరం మొత్తం ఆరోగ్యంగా మారిపోయింది. వీటితో పాటు కడుపులోకి కూడా కొన్ని మందులు ఇచ్చాం. వీటితో పాటు మును ముందు ఈ సమస్యలు తలెత్తకుండా చేసేందుకు ధాతు పుష్టిని కలిగించడానికి రసాయన చికిత్సలు, లైంగిక సమస్యలు పోవడానికి వాజీకరణ చికిత్సలు కూడా చేశాం. కొద్ది రోజుల క్రితం మా క్లినిక్‌లోకి వీల్ ఛైర్‌లో వచ్చిన ఆ వ్యక్తి ఆరు వారాల ఆయుర్వేద చికిత్స తరువాత హాయిగా నడుస్తూ ఇంటికి వెళ్లిపోయాడు.

డాక్టర్ వర్ధన్, డాక్టర్ మాధురీ వర్ధన్
ది కేరళ ఆయుర్వేదిక్ కేర్,
స్పెషాలిటీ పంచకర్మ సెంటర్
బషీర్‌బాగ్, స్కైలైన్ లేన్, హైదరాబాద్
ఫోన్స్: 9866666055, 8686848383
www.ayursages.com

సంతానలేమికి కారణాలు కనుగొనేదెలా?

నా వయస్సు 26 సంవత్సరాలు. పెళ్లయి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇప్పటివరకు పిల్లలు లేరు. పెళ్లయిన నాటి నుంచి మేం ఎటువంటి గర్భనిరోధక పద్ధతులు పాటించడం లేదు. అయినా సంతానం కలగలేదు. కొంతకాలం క్రిత్రం వరకు ఎలాంటి ఆందోళన లేదు. కానీ ఇటీవలే ఇక పిల్లలు కారేమో, ఏదైనా సమస్య ఉందేమోననే భయం మొదలైంది. సంతానలేమికి కారణం తెలుసుకోవడానికి ఇప్పుడు ఏయే విధానాలు అందుబాటులో ఉన్నాయి? ఎన్ని రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వస్తుంది? వివరాలు తెలియజేయండి.

– కస్తూరి, గోదావరిఖని.

ఏడాది పాటు ఎలాంటి గర్భనిరోధక పద్ధతులు పాటించనప్పటికీ గర్భం ధరించకపోయినట్లయితే సంతానలేమి సమస్య ఉన్నట్లుగా భావించవచ్చు. అదే 35 ఏళ్ల దాటిన స్త్రీలైతే ఆరునెలల్లో గర్భం ధరించకపోతే సమస్య ఉన్నట్లుగా భావించాలి. వీరిలో ట్యూబ్స్‌లో ఏమైనా అడ్డంకులు ఉన్నాయా? ఇన్‌ఫెక్షన్స్ ఉన్నాయా? హార్మోన్ల సమస్య ఉందా? అండాలు సరిగ్గా విడుదలవుతున్నాయా, లేదా? గర్భాశయ ముఖ ద్వారం దగ్గర ఏమైనా సమస్య ఉందా? లేక గర్భాశయంలో సమస్య ఉందా? అనే విషయాలను పరిశీలించాల్సి ఉంటుంది. పురుషుల్లోనైతే సెమన్ అనాలసిస్ చేసి శుక్రకణాల సంఖ్య ఎంత ఉంది? మోర్టాలిటీ ఎంత ఉంది అనే విషయాన్ని తెలుసుకోవాలి. పురుషుల్లో ఏ సమస్య లేనట్లయితే స్త్రీలను మరింత క్షుణ్ణంగా ఎగ్జామిన్ చేయాల్సి ఉంటుంది. రెండు, మూడు నెలలు అవసరమైన చికిత్స అందించినప్పటికీ సంతానం కలగకపోయినా, వయస్సు పైబడుతోంది, సంతానలేమికి కారణాలు తెలియడం లేదు అని అనుకున్నప్పుడు సమస్యను గుర్తించడానికి పరీక్షలు చేయాల్సి ఉంటుంది.డయాగ్నోస్టిక్ హిస్టరోస్కోపి ద్వారా సంతానలేమికి కారణం కనుక్కోవచ్చు. ట్యూబ్స్‌లోబ్లాక్ ఉన్నాయా? అండాశయాలు బాగున్నాయా? గర్భాశయం లోపల ఎలా ఉంది? ఫైబ్రాయిడ్స్ ఉన్నాయా? తెరల్లాంటివి ఉన్నాయా? ఫైబ్రోసిస్ ఉందా? అనే అంశాలను ఈవిధానం ద్వారా పరిశీలించవచ్చు. లాప్రోస్కోపీ ద్వారా గర్భాశయం సైజు నార్మల్‌ఉందా? ట్యూబ్స్ ఆరోగ్యంగా ఉన్నాయా? లేదా సింక్ అయి ఉన్నాయా? నార్మల్ సెలైన్‌లో కలర్ వేసి పంపించి ట్యూబ్స్ ఓపెన్ ఉన్నాయా, బ్లాక్స్ ఉన్నాయా తెలుసుకోవచ్చు. అండాశయాలను పరిశీలించవచ్చు. ఆపరేటివ్ లాప్రోస్కోపీ విధానంలో కారణాన్ని తెలుసుకోవడంతోపాటు చికిత్సనందించడం సాధ్యమవుతుంది. గర్భాశయంలో పొర ఉంటే తీసివేయడం, కణితులు ఉంటే తొలగించడం, ఎండోమెట్రియాసిస్ వ్యాధి ఉంటే దానికి చికిత్స అందించడం చేయవచ్చు. ఒకే సిట్టింగ్‌లో డయాగ్నోసిస్, ట్రీట్‌మెంట్ సాధ్యమవుతుంది. అదేరోజు ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోవచ్చు. త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుంది. ఫలితం కూడా బాగుంటుంది. కాబట్టి మీరు గైనకాలజిస్టును కలిసి తగిన చికిత్స తీసుకోండి. తప్పకుండా సంతానం కలుగుతుంది.

నా వయస్సు 31 సంవత్సరాలు. మా బాబు వయస్సు ఏడాది. నార్మల్ డెలివరీ అయింది. సమస్య ఏమిటంటే తుమ్మినా, దగ్గినా, గట్టిగా నవ్వినా నా ప్రమేయం లేకుండానే మూత్రం పడిపోతోంది. దీనివల్ల నలుగురిలోకి వెళ్లలేకపోతున్నాను. ప్రెగ్నెన్సీకి ముందు ఈ సమస్య లేదు. డెలివరీ తర్వాతే మొదలయింది. ఎందుకిలా అవుతోంది. దీనికి చికిత్స ఉందా?

– పావని, భీమిలి

మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం (యూరిన్ ఇన్‌కాంటినెన్సీ) అనే సమస్య ఏ వయసులో వారికైనా రావచ్చు. నార్మల్ డెలివరీ అయిన వారిలో, డెలివరీ అనంతరం వ్యాయామాలు చేయనివారిలో ఈ సమస్య కనిపిస్తుంటుంది. ఇందులో మూడు రకాలుంటాయి. ఒకటి స్ట్రెస్ యూరినరీ ఇన్‌కాంటినెన్సీ. ఈ సమస్య ఉన్న వారిలో తుమ్మినా, దగ్గినా, గట్టిగా నవ్వినా మూత్రం పడిపోతుంది. మీరు రాసిన లక్షణాలను బట్టి చూస్తే మీరు ఈ సమస్యతో బాధపడుతున్నారని అనిపిస్తోంది. ఈ సమస్యకు ప్రస్తుతం మంచి చికిత్స అందుబాటులో ఉంది. మూత్రాశయం నెక్ దగ్గర ఒక స్లింగ్‌ను ఏర్పాటు చేసి మూత్రం బయటకు రాకుండా చేయవచ్చు. దీన్ని స్లింగ్ సర్జరీ అంటారు. ప్రపంచవ్యాప్తంగా ఈ పద్ధతిని చాలా మంది అనుసరిస్తున్నారు. సక్సెస్ రేటు ఎక్కువ. యూరిన్ ఇన్‌కాంటినెన్సీతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న వారు ఈ సర్జరీ చేయించుకుంటే మంచి ఫలితం ఉంటుంది. రెండవది అర్జ్ ఇన్‌కాంటినెన్సీ. వీరిలో మూత్రం వస్తున్నట్లు అనిపించి, బాత్‌రూమ్ దగ్గరకు వెళ్లేలోగానే పడిపోతుంది. డయాబెటిస్ ఉన్న వారిలో ఇది కనిపిస్తుంది. కాబట్టి అందుకు అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. అవసరమైతే సిస్టోస్కోపీ ద్వారా బ్లాడర్‌లో ఏమైనా సమస్య ఉందో తెలుసుకోవాలి. డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుకోవాలి. మందులు వాడటం ద్వారా చాలా వరకు ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. మూడవది ఆటోమెటిక్ ఇన్‌కాంటినెన్సీ. మూత్రాశయం నిండిపోగానే మూత్రం దానంతట అదే బయటకు వచ్చేస్తుంది, తెలియకుండానే పడిపోతుంది. డయాబెటిస్, ట్యుబర్‌క్యులోసిస్ ఆఫ్ బ్లాడర్ వంటి సమస్యలు కారణమవుతుంటాయి. ముఖ్యంగా ఇది నరాలకు సంబంధించిన సమస్య వల్ల వస్తుంది. ఈ సమస్య ఉన్నట్లయితే న్యూరాలజిస్టును కలిసి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

డాక్టర్ మంజుల అనగాని
గైనకాలజిస్ట్
బీమ్స్ హాస్పిటల్, జూబ్లీహిల్స్,
రోడ్ నంబర్1, హైదరాబాద్,
ఫోన్ : 040-39417700

సైనసైటిస్‌కు హోమియో చెక్

సైనసైటిస్ అనగానే దానికి శస్త్ర చికిత్స ఒక్కటే పరిష్కారం అన్నట్లు కొందరు ఊదరగొడుతుంటారు. నిజానికి ఈ వ్యాధి శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వల్ల తలెత్తే సమస్య. ఈ శక్తి శరీరంలో తగ్గిపోయిన వారిలో చాలా మందిలో అలర్జీ సమస్య మొదలవుతుంది. ఈ అలర్జీతో కొందరి ముక్కు రంధ్రాల్లో మాంసం ముద్ద లాంటిది పెరుగుతుంది. ఇది శ్వాసకు అడ్డుపడటంతో పాటు తీవ్రమైన తలనొప్పికి దారి తీస్తుంది. శస్త్ర చికిత్సతో ఆ అడ్డును తొలగించినా కొద్ది రోజుల్లో పరిస్థితి మళ్లీ మామూలే. వాస్తవానికి అలర్జీకి చికిత్స చేయకుండా అలర్జీ కారణంగా వచ్చే మాంసాన్ని తొలగించడం వల్ల కలిగే ప్రయోజనం ఏముంటుంది? అందుకే హోమియో వైద్య విధానం వ్యాధి నిరోధక శక్తిని పెంచే విధానాన్ని అవలంభిస్తుందంటున్నారు డాక్టర్ మను.

ఇతర సమస్యలు ఏమున్నా, కొంత వ్యవధి వరకు భరించవచ్చు కానీ, శ్వాస తీసుకోవడమే కష్టమైపోతే ఎలా? సైనసైటిస్‌తో వచ్చే ప్రధాన సమస్యే ఇది. శ్వాసపరమైన ఆటంకాలతో వచ్చే ముక్కు దిబ్బడ, మంట, తలనొప్పి మానసికంగా కూడా ఇబ్బంది పెడతాయి. చీటికీ మాటికీ చిరాకూ, కోపం, అసహనం, ఈ వ్యాధితో వచ్చే ప్రధాన సమస్యలు. పైగా ఏదో ఒకటి రెండు పూటల్లో పోయే సమస్య కూడా కాదు. రోజుల పర్యంతం ఊపిరాడకుండా చేసే సైనసైటిస్ సమస్యకు సకాలంలో చికిత్స అందకపోతే ఆ బాధ భరించలేని స్థితికి చేరుకుంటుంది.

సైనసైటిస్ అంటే..

ముక్కు పక్కటెముకల మధ్యనున్న గదుల(సైనస్‌లు)లో ఏర్పడే ఇన్‌ఫెక్షన్‌ను సైనసైటిస్ అంటారు. మనం పీల్చుకునే గాలిలో ఉన్న క్రిముల సహజ చైతన్యాన్ని నశింపచేయడం సైనస్ యొక్క ప్రథమ ధర్మం. వ్యాధి నిరోధక శక్తి తగ్గినపుడు, లేదా ఇతర ఇన్‌ఫెక్షన్ల వల్ల సైనస్ రంధ్రాలు మూసుకుని పోయి శ్లేష్మం పేరుకొని పోవటం వల్ల సూక్ష్మక్రిముల సంఖ్య వృద్ధి చెంది ఇన్‌ఫెక్షన్ రావడం జరుగుతుంది. తలనొప్పి, ముక్కుదిబ్బడ ఏర్పడుతుంది. దీన్ని సైనసైటిస్ అంటారు.

హోమియో మందులు శారీరక ఉపశమనంతో పాటు అంతర్గత ఆరోగ్య వ్యవస్థను సమతౌల్యా పరుస్తూ మానసిక ఉపశమనం కల్పించి చికాకు, ఆందోళననూ దూరం చేస్తాయి.

వ్యాధి నిరోధక శక్తి తగ్గితే...

మానసిక ఒత్తిడి వలన కార్టిసాల్ అనే హార్మోన్ ఉత్పత్తి పెరిగి, రోగనిరోధక కణాల సామర్థ్యంపై ప్రభావం పడటం వలన వ్యాధి నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. ఫలితంగా సైనసైటిస్ వంటి వ్యాధుల బారినపడటానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఆందోళన, కోపం, చిరాకు, ద్వేషం వంటి వాటి ప్రభావం వలన రోగనిరోధక వ్యవస్థ దెబ్బతిని ఇన్‌ఫెక్షన్ పెరిగే అవకాశం హెచ్చుతుంది. వీటిలో ముఖ్యంగా కోపం వలన పునఃసంక్రమణం జరుగుతుందని పరిశోధనల్లో వెల్లడయింది. జలుబు. దగ్గు, ఎలర్జీ, ఎడినాయిడ్స్ మరియు టాన్సిలైటిస్ వంటివి కూడా సైనసైటిస్‌కు కారణాలవుతాయి. తరచుగా జలుబు చేయడం, వైరల్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లకు గురికావడం, అలర్జీ తదితర అంశాలు కూడా సైనసైటిస్‌కు కారణమవుతాయి. చల్ల గాలికి తిరగడం, కూల్‌డ్రింక్స్ తీసుకోవడం కూడా కారణమే. స్మోకింగ్, కొన్ని రకాల పర్‌ఫ్యూమ్‌లు సైనసైటిస్‌కు కారణమవుతాయి. అస్తమాతో బాధపడే వారిలో సైనసైటిస్ రావడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముక్కులోపల పాలిప్స్ పెరగడం కూడా కారణమవుతుంది. కొన్ని రకాల మందుల వల్ల అలర్జీ సమస్యలు తలెత్తి సైనసైటిస్‌కి దారి తీయవచ్చు. జలుబుతో మొదలై తలనొప్పి, దగ్గు, జ్వరం, గొంతునొప్పి, వ్యాకులత, ఒంటినొప్పుల వంటి లక్షణాలు సైనసైటిస్ బారినపడిన వ్యక్తిలో కనిపిస్తాయి.

డాక్టర్ శ్రీకర్ మను
ఫౌండర్ ఆఫ్ డా.మనూస్
హోమియోపతి,
ఫోన్ : 9032 108 108
9030339999

రకాలు

అక్యూట్ సైనసైటిస్: నాలుగు వారాల వరకు వ్యాధి లక్షణాలతో బాధ పడటం జరుగుతుంది.

సబ్-అక్యూట్ సైనసైటిస్ : 4 నుంచి 12 వారాల వరకు లక్షణాలుంటాయి.

క్రానిక్ సైనసైటిస్: మూడు నెలల కన్నా ఎక్కువ సమయం ఉంటే దాన్ని క్రానిక్ సైనసైటిస్‌గా భావించాలి.

హోమియో

నిర్ధారణ

రోగి లక్షణాలతో పాటు రక్త పరీక్షలు, ఎక్స్‌రే, సి.టి స్కాన్, ఎంఆర్ఐ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

హోమియో చికిత్స

శాస్త్రీయంగా నిరూపించిన హోమియో వైద్య విధానంలో సైనసైటిస్ వంటి వాటికి తక్షణ ఉపశమనంతో పాటు సురక్షితమైన శాశ్వత పరిష్కారం ఉంది. హోమియో మందులు శారీరక ఉపశమనంతో పాటు అంతర్గత ఆరోగ్య వ్యవస్థను సమతౌల్యా పరుస్తూ మానసిక ఉపశమనం కల్పించి చికాకు, ఆందోళననూ దూరం చేస్తాయి. చాలా మంది సర్జరీ చేయించుకుంటారు. కానీ ఆ తరువాత కూడా సైనసైటిస్ సమస్య అలానే వేధిస్తూనే ఉంటుంది. హోమియో చికిత్సను ఆరంభించాక సర్జరీ అవసరం రాదు. రోగనిరోధక వ్యవస్థ బలపడేలా మందులు ఇవ్వడం వల్ల వ్యాధి పునరావృతమయ్యే అవకాశాలు తగ్గిపోతాయి.